ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో. వ్యంగ్య చిత్రాలతో. తాజా సినీవార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఉదయం
విజయవాడ
గురువారం
25-4-74
THE ANDHRA PATRIKA
Regd. H/VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 24
పుటలు : 4
వెల : 18 పైసలు

22 కేరెట్ బంగారం కవరింగ్ చేయబడినది.
5 సం॥ గ్యారంటీ
ఫ్యాన్సీ జంతువుల గొలుసు
ధర రూ. 6.50
Ajanta
అజంతా ఆభరణములు
అజంతా గొలుసు కవరింగ్ వర్క్స్
ఇలకలపూడి (కం.) మచిలీపట్నం-2.

5వ ప్రణాళిక చివరకు రాష్ట్రానికి 2428 మెగావాట్ల విద్యుదుత్పాదన శక్తి

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 24 : నేటి నవ ప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్‌కు 2428 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదకశక్తి వుంటుంది. ప్రస్తుతం రాష్ట్రానికి 748 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదకశక్తి వుంది.

ఈ విషయాన్ని అధికార ప్రతినిధి నేడు యిచ్చిన తెలియజేస్తూ అయిదవ ప్రణాళికలో విద్యుత్ ఉత్పత్తికి 267 కోట్ల రూపాయల ఖర్చు చేయటం జరుగుతుందని పేర్కొన్నారు. దీనితో 137.35 కోట్ల నాల్గవ ప్రణాళికలో మిగిలిపోయిన పథకాలకు 129 కోట్లు, కొత్త విద్యుత్ ఉత్పత్తి పథకాలకు ఒక కోటి రూపాయలు, కొత్త ప్రాజెక్టుల పరిశీలనకు ఖర్చు చేస్తారు.

దేశంలో తలసరి విద్యుత్ వినియోగంలో ఆంధ్రప్రదేశ్‌కు 13వ స్థానం లభించగా విద్యుత్ దొంగవాడకంలో అగ్రస్థానం వహించినట్లు అధికార ప్రతినిధి తెలిపారు.

1943–44 లో 650 గ్రామాలకు పైగా విద్యుత్ సరఫరా జరిగింది. 13000 పైగా పంపుసెట్లకు గొట్టపుబావులకు విద్యుత్ సరఫరా జరిగింది అని ఆయన తెలిపారు.

అయిదవ ప్రణాళికలో విద్యుత్ పై ఖర్చు గురించి ఆయన చెబుతూ విద్యుత్ రంగానికి మొత్తం 413–35 కోట్లు అనగా ప్రణాళిక మొత్తంలో 37.4 శాతం ఖర్చు పెట్టబడుతున్నట్లు ఆయన తెలిపారు.

నాల్గవ ప్రణాళికలో మిగిలిపోయిన పథకాలలో శ్రీశైలం పాజెక్టుకు 75 కోట్లు, జలిమెల విద్యుత్ కేంద్రానికి 4 కోట్లు, కొత్తగూడెం మూడవ విభాగానికి 4.85 కోట్లు, దిగువ సీలేరు, సీలేరుకు 45 కోట్లు, నాగార్జునసాగర్ సంపింగ్‌కు 8.5 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

అయిదవ ప్రణాళికలో కొత్త పథకాలన్న గురించి ఆయన చెబుతూ విజయవాడ థర్మల్ కేంద్రానికి 65 కోట్లు, ఎగువ సీలేరుకు 11 కోట్లు, కొత్తగూడెం నాల్గవ విభాగానికి 45.5 కోట్లు, కొత్తగూడెం అయిదవ విభాగానికి 10 కోట్లు ఖర్చు అవుతుందని తెలియ జేశారు.

అయిదవ ప్రణాళిక కాలంలో గుణదల నెల్లూరు, సీలేరు—బోయిన్మూరు, దిగువ సీలేరు—గాజువాక, కొత్తగూడెం— రామగుండం, శ్రీశైలం —హైదరాబాద్ మధ్య 220 కిలోవాట్ల భారీ ట్రాన్స్‌మిషన్ లైన్లు వేయటం జరుగుతుందని ఆయన అన్నారు.

బోయిన్మూరు, నెల్లూరు, హైదరాబాద్, రామగుండం నుండి 220 కిలోవాట్ల సబ్‌స్టేషన్లు నెలకొల్పబడుతాయని ఆయన అన్నారు.



పురపాలక సంఘాల రాబడి పెంచే చర్యలు: ప్రభుత్వం ఆలోచన

చిత్తూరు, ఏప్రిల్ 24 : చిత్తూరు సమగ్ర మంచినీటి సరఫరా పథకానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు ఇక్కడ ప్రారంభోత్సవం జరుపుతూ, పురపాలక సంఘాల ఆదాయంలో 80శాతం సిబ్బందికి జీతాలు చెడుతున్నందున, ప్రజావసరాలను తీర్చడం పురపాలక సంఘాలకు కష్టంగా ఉన్నదన్నారు. అందుచేత పురపాలక సంఘాల ఆదాయాన్ని పెంచడానికి తీసుకోవలసిన చర్యలను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ముఖ్యమంత్రి వెల్లడించారు. స్థానిక సంస్థలు మరింత పటిష్టంగా పనిచేయడానికి పన్నులను సక్రమంగా చెల్లించవలసిందని పౌరులకు విజ్ఞప్తి చేశారు. పట్టణాలలోని మురికివాడల లోను, అనారోగ్యప్రాంతాలలోనివి పెంచే ప్రజల కోసం పెద్ద ఎత్తున గృహాలను నిర్మించేందుకు మురికివాడల నిర్మూలన బోర్డును ఏర్పాటు చేయదలచినట్లు చెప్పారు. మంచినీరు, ఆరోగ్యం, దీపాలు మొదలైన కనీస సౌకర్యాలను కలుగచేయవలసినదిగా ఉపపాలక సంఘాలకు ఆయన సూచించారు.

సభకు పురపాలక వ్యవహారాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు అధ్యక్షత వహిస్తూ ఇతర స్థానిక సంస్థలకు భిన్నంగా పురపాలక సంఘాలకు కూడా విద్యుతు సూటికి నూరుశాతం గ్రాంటుగా మంజూరు చేయవలసి ఉన్నదన్నారు.

మోటారు సైకిల్‌తో బస్సు ఢీ: ఒకరి మృతి

భీమవరం, ఏప్రిల్ 24 : ఉద్యోగస్తులకై క్రమశిక్షణ చర్యలకు సంబంధించిన ట్రిబ్యునల్ అధ్యక్షుడు శ్రీ మధుసూదనరావు కుమారుడు రవికుమార్ నిన్న ఉండి సమీపంలో ప్రమాదానికి గురయి మరణించాడు. వెస్పా పై వెడుతుండగా ఆర్. టి. సి. బస్సు ఢీకొని మరణించాడు. పోలీసు భద్రస్థాన్కరు సీతారామస్వామి డ్రయివరును అరెస్టుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రవికుమార్ వయస్సు 19 సంవత్సరాలు. (స్వ.వి.)

గోధుమ దిగుమతి: షిండే ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఆస్ట్రేలియా కెనడా అమెరికాలనుంచి మనదేశం ప్రస్తుతం కొంతమేరకు గోధుమలు కొనుగోలు చేస్తున్నదని నేడు రాజ్యసభలో వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే తెలియజేశారు.

గోధుమలు ఏ మేరకు దిగుమతి చేస్తున్నదీ చెప్పడానికి మంత్రి నిరాకరించారు.

—:o:—

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తొలగింపు: రాజ్యసభలో ఒత్తిడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ బలేశ్వర్ ప్రసాద్‌ను "నేటి సాయంత్రం సూర్యాస్తమయం" లోగా తొలగించాలని నేడు రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెస్ సభ్యులు దాదాపు ఏకగ్రీవంగా కోరారు. ఢిల్లీలో ప్రముఖుల భూముల ఆక్రమణ పై సభలో నేడు వంద నిముషాల పాటు తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది.

సహాయమంత్రి శ్రీ రామనివాస్ మిర్దా సభ్యుల భావాలలో ఏకీభవిస్తూనే, ఈ వ్యవహారం మంచి న్యాయస్థానంలో వున్నందున యిచ్చిన మాట్లాడని ఏమీ చెప్పలేదు. సభ్యులు పెద్దగా విషయం తెలుపుతూ భూమిని ఆక్రమించుకున్న వారిలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి కోడలు శ్రీమతి మోహినిగిరి, ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాటక్ కుమారుడు శ్రీ ఎం. ఎస్. పాటక్ వంటి పెద్దమనుషులు ప్రముఖులున్నారని అన్నారు.

న్యూఫ్రెండ్స్ సహకార గృహనిర్మాణ సంఘంతో ఉత్తరప్రత్యుత్తరాలకు రాష్ట్రపతి భవన్ లెటర్‌హెడ్‌ను రాష్ట్రపతి కోడలు ఉపయోగించినందున రాష్ట్రపతి తనవిషయంలో నైతిక బాధ్యతనుంచి తప్పుకోవలసిన శ్రీ రాజనారాయణ, శ్రీ సిద్ధేశ్‌ఘోష్ అనగా, యిలాంటి విషయంలో లాలాబీ వున్నదని బుజ్జగిస్తేవరకు ఉన్నత పదవుల్లో వున్న వారి కొడుకులు, కోడళ్ళు చేసిన పనులకు ఉన్నత పదవుల్లో వున్నవారి పై ఆరోపణలు చేయరాదని భావిస్తున్నామని కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

అయితే రాష్ట్రపతి భవన్ విటిపెట్టి మరో చోట వుండవలసిందిగా శ్రీమతి మోహిని గిరిని రాష్ట్రపతి కోరడం సముచితమని భావిస్తున్నామని శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

బీహార్ ముఖ్యమంత్రికి స్వేచ్ఛ

పాట్నా, ఏప్రిల్ 24: బీహార్ మంత్రివర్గంలో మరి కొందరు తిరుగుబాటు కాంగ్రెస్ వాదులను చేర్చుకొనే అంతాన్ని ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ నిర్ణయానికి కాంగ్రెస్ అధిష్ఠానవర్గం వదిలివేసింది.

ఢిల్లీ నుండి శ్రీ గఫూర్ నేడు యిచ్చటకు తిరిగి వచ్చి విలేకరులతో ప్రసంగించారు. రాష్ట్రపతి పాలనకు కృషి చేయవలసిన బాధ్యత అధిష్ఠానవర్గం తమకు అప్పచెప్పిందని, ఢిల్లీలో తాము కాంగ్రెసు అధ్యక్షుడు డా. శర్మతోనూ, రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్‌తోను చర్చలు జరిపామని ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రివర్గ విస్తరణ జరుగుతుందా అని అడుగగా, అది నిముషాలలో తేలే విషయం కాదని ముఖ్యమంత్రి అన్నారు.

వర్ధమానదేశాలకు తోడ్పాటు: ప్రత్యేక నిధికై సమితిలో కృషి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : మూడవ సంక్షోభం కారణంగా వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న కష్టాలను తొలగించటానికి అత్యవసర నిధిని ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఐక్యరాజ్యసమితిలో అనేక దేశాలు గట్టిగా బలపరుస్తున్నాయి.

ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సమావేశంలో పాల్గొని నేడు తిరిగి వచ్చిన విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ విమానాశ్రయంలో విలేకరులతో [illegible]

ఈ ప్రతిపాదనకు మూడవ ఉత్పత్తి దేశాలలో కొన్ని [illegible] వ్యక్తం చేసినట్లు గూడా విదేశాంగ మంత్రి వెల్లడించారు.

ప్రత్యేకనిధి సంఘంలో పెట్రోలు ఎగుమతి చేయు మన్నట్లోని సభ్యులు, కొన్ని సంస్థ దేశాలు సభ్యులుగా వుండగలవని భావిస్తున్నట్లు శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

ఈ నిధి విషయమై చరుకుగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ వాల్డ్‌హీమ్ ప్రధాన పాత్ర వహిస్తున్నారు అని శ్రీ సింగ్ వివరించారు.

—:o:—

పాట్నా విద్యార్థులచే "నాయకుల శవాల" ఊరేగింపు

పాట్నా, ఏప్రిల్ 24 : ప్రధాని, రైల్వే మంత్రి, బీహార్ మంత్రివర్గంలోని 13 మంత్రుల "మృతదేహాల" ను పాడెలమీద, శవపేటికలలోను వుంచి విద్యార్థులు నిన్న ఇక్కడ అంత్యక్రియల ఊరేగింపులు జరిపారు.

ఇందులో ప్రధానమైన ఊరేగింపు ప్రధాన వీధులన్నీ జరిగింది. ఊరేగింపు ముందు భాగాన సాయుధ పోలీసులతో ట్రక్కులు నడిచాయి.

ఊరేగింపులో పాల్గొన్నవారు డప్పులు మోగించారు. రిక్షాలపై ఎక్కి కొందరు మైక్రోఫోన్ ద్వారా పెద్దగా ఏడుపు సాగించారు.

అసెంబ్లీకి కర్పూరీ ఠాకూర్ రాజీనామా

పాట్నా, ఏప్రిల్ 24: సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ విద్యార్థుల కోరిక పై బీహార్ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

సోమవారం నాడు యిక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో ప్రసంగించడానికి ఆయన లేచినప్పుడు, కొందరు విద్యార్థులు లేచినిలబడి ఆయన రాజీనామా చేయాలని కోరారు.

శ్రీ ఠాకూర్ రాజీనామా లేఖ వ్రాసి, మే 7 వ తేదీన దానిని శాసనసభాపతికి వారు పంపాలన్న షరతుతో [illegible] అందజేశారు. నాలుగు ప్రతిపక్షాలకు చెందిన సభ్యులు కలిసికట్టుగా ఆ రోజున రాజీనామా ఇవ్వాలని ఒక అంగీకారానికివచ్చారు.

ఎస్. ఎస్. పి. కి చెందిన శాసన సభ్యులు రాజీనామా చేయాలని, శాసనసభా పక్షం ఆదేశం లేకుండా పార్టీ నాయకుడు శ్రీ కర్పూరీఠాకూర్ కోరడం అప్రజాస్వామికమని సభా పక్షం ప్రధాన సచేతక్ శ్రీ మోతీలాల్ కాసన్ నిన్న పాట్నాలో పేర్కొన్నారు.

5గురు కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. ల సూచన

ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ పార్టీ నాయకత్వానికి రాజీనామా చేయాలని, లేదా తమ పట్ల విశ్వాసం వున్నట్లు వోటింగ్ పొందాలని అయిదుగురు కాంగ్రెస్ శాసన సభ్యులు నిన్న పాట్నాలో ఒక ప్రకటనలో సూచించారు.

ఆకాశాన్నంటుతున్న ధరలు, అత్యవసర వస్తువుల కొరత, లంచగొండితనం, నిరుద్యోగ సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించలేక పోయిందని, విద్యార్థుల ఆందోళన ఫలితంగా పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతున్నదని, ప్రజాస్వామ్యం, రాష్ట్రం, పార్టీల శ్రేయస్సు దృష్ట్యా నాయకత్వం మారడం అత్యవసరమని వారు అన్నారు.

తారల ఆదాయం అంచనాల్లో చిత్రమైన పొరపాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : సినిమాతారల ఆదాయపుపన్ను అంచనా విషయంలో కొంతకాలంగా నిరంతరాయంగా కనిపిస్తున్న తప్పులు అవుతున్నాయని దర్యాప్తు జరిపించాలని పార్లమెంటు పబ్లిక్ అకౌంట్స్ సంఘం తన 119వ నివేదికలో కోరింది.

1967–68 సంవత్సరంలో ఒక తార మొత్తం ఆదాయం 1,56,264 రూపాయలుగా అంచనా వేయబడింది. కాని ఈ మొత్తం 2,56,264 రూపాయలు అయి వుండాలని ఆడిట్ నివేదిక వెల్లడించింది. ఇలాంటి చాలా పొరపాట్లు వెలుగులోకివచ్చాయి. ఈ పొరపాట్లన్నింటివోను కనిపించే ఆదాయకమైన అంశం ఏమిటంటే అన్ని మొత్తాలను ఒక లక్ష రూపాయలచొప్పున పెంచి నిర్ణయించడం.

ఆదాయపుపన్నుశాఖ తన ప్రతిష్ఠను పెంచుకోవాలని ప్రజల విశ్వాసాన్ని పెంపొందించగల సరోటుపాట్లవిషయంలో జాగ్రత్త వహించవలసి పబ్లిక్ అకౌంట్సు సంఘం కమిటీ సూచించింది.

—:o:—

అవినీతి నేరానికి జైలు శిక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 24 : శ్రీశైలం దేవస్థానం ట్రాన్స్‌పోర్టు విభాగంలో లోగడ బస్సుకండక్టరుగా పనిచేసిన బి. సి. వీరాచెట్టికి హైదరాబాద్ స్పెషల్ జడ్జి ఆరు నెలలు జైలు శిక్ష విధించారు.

బస్సుటికెట్ సొమ్ము కేసులో శ్రీశైలం దేవస్థానం బస్సు కండక్టర్ జె. పున్నయ్యకు సమీపం చేయడానికి రు. 150 లు అడిగాడని ఆ మొత్తం పున్నయ్యకున్నాడని అతనిపై కేసు పెట్టారు. అవినీతి నిరోధక శాఖవారు కేసు దర్యాప్తు చేశారు. హైదరాబాద్ స్పెషల్‌జడ్జి విచారించారు.

మంత్రి కావడానికి జగ్జీవన్‌రామ్ కుమారుని నిరాకృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : బీహార్ ముఖ్యమంత్రి చేతను కొత్తమంత్రివర్గంలో చేర్చబడిన శ్రీ సురేష్‌కుమార్ శ్రీ జగ్‌జీవన్‌రామ్ కుమారుడు తాము ప్రభుత్వం వెలుపల వుంటేనే ప్రజలకు, పార్టీకి బాగా సేవచేయగలమని పేర్కొంటూ మంత్రి పదవిస్వీకరణను నిరాకరించారు.

ముఖ్యమంత్రి శ్రీ గఫూర్‌కు ఆయన నేరోక లేఖవ్రాస్తూ మంత్రివర్గంలో తమను చేర్చినందుకు శ్రీ కుమార్ కృతజ్ఞత తెలిపారు. ముఖ్యమంత్రిపై పూర్తి నమ్మకం, సహకారం యివ్వగలమని ఆయన హామీ యిచ్చారు.

మానభంగం నేరానికి జైలు శిక్ష

కర్నూలు, ఏప్రిల్ 24 : ప్రకాశం జిల్లా నాగులపాడు గ్రామంలో 14 సంవత్సరాల లక్ష్మీదేవిని మానభంగం గావించిన నేరానికి రామచంద్రారెడ్డి, ఆంజనేయులకు ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీ ఎం. శ్రీరామారావు అయిదు సంవత్సరాల జైలు శిక్ష విధించారు. స్వ. వి.

అమరావతిలో కిరోసిన్ వ్యాపారి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 24: గుంటూరు జిల్లా అమరావతిలో బ్లాక్ మార్కెట్‌లో కిరోసిన్ అమ్మినందుకు వర్తకుడు బాలనాగు హరిశంకరరావును అతని గుమాస్తా మేడా రామమోహనరావును అరెస్టు చేశారు. 6950 లీటరుల కిరోసిన్‌ను పట్టుకున్నారు. అమరావతి పోలీసుస్టేషనులో కేసు నమోదు చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా మొల్లపల్లి సమీపములో 12 బస్తాల బియ్యాన్ని కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా రవాణా చేస్తున్న మూడు రెండుఎడ్ల బండ్లను నిఘాబృందం వారు అటకాయించారు. బండ్లు బియ్యం కూడా పట్టుకున్నారు. నలుగురిని అరెస్టు చేసి కేసు పెట్టారు.

హైదరాబాద్‌లో టెలివిజన్ కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : పాట్నా, కటక్, హైదరాబాద్‌లలో మూడు టెలివిజన్ స్టేషన్లు అయిదవ ప్రణాళిక కాలంలో నెలకొల్పుతారని నేడు లోక్‌సభలో వెల్లడించబడింది.

ఇవిగాక మద్రాసు, లక్నో, కలకత్తా, జలంధర్‌లలోకూడా టి.వి. స్టేషన్లు నెలకొల్పుతారు.

దేశవ్యాప్తంగా ఎరువుల రేషనింగ్: పార్లమెంటరీ సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : ప్రస్తుత సూచనలు జరిపి పెరిగిన్నేళ్ళవరకు ఎరువుల కొరత కొనసాగవచ్చునని అంచనా వేస్తూ దేశవ్యాప్తంగా ఎరువుల రేషనింగు పెట్టాలని పార్లమెంటులోని ప్రభుత్వ రంగం సంస్థల కమిటి సిఫారసు చేసింది. ఈ సంఘం సమర్పించిన నివేదికను నేడు లోక్‌సభముందు వుంచారు.

మద్రాస్, తమిళనాడులలో రేషను అవసరమని ఈ కమిటీ సూచించింది. బహిరంగ మార్కెట్టుపై ఎరువుల పంపిణీ జరుగుతున్నది. ఈ కార్యక్రమం సక్రమంగా జరుగుతున్నదీ లేనిదీ ప్రత్యేకంగా పరిశీలించాలనీ ప్రభుత్వానికి సంఘం సూచించింది.

అయిదవ ప్రణాళికాంతానికి లోపలో ఎరువుల ఉత్పత్తిని 58.85 లక్షల టన్నులకు పెంచడానికి గట్టిగా కృషి చేయడం అవసరమని ఈ కమిటీ సూచించింది.

తాత్కాలిక ఉపాధ్యాయులకు వేసవిలోకూడా వేతనాలు

హైదరాబాద్, ఏప్రిల్ 24 : రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల క్రింద గల పాఠశాలల్లో పనిచేసే తాత్కాలిక ఉపాధ్యాయుల ఉద్యోగాలను రాబోయే వేసవి సెలవులలో (1973—74) కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వు జారీ చేసింది.

శాసన మండలి సభ్యులు శ్రీ పి. భుజంగరావు, శ్రీ కె. కోటేశ్వరరావు పై విషయాన్ని ఒక పత్రికా ప్రకటనలో తెలుపుతూ, ఈ ఉత్తర్వులవల్ల వేసవి సెలవులలోకూడా తాత్కాలిక ఉద్యోగులకు జీతం లభిస్తుందని తెలియజేశారు.

రాజంపేటలో కాంగ్రెస్ అనుకూల పరిస్థితి

రాజు, ఏప్రిల్ 24: రాజంపేట ఉపఎన్నికలో పోటీ తీవ్రమయిన దే అయినప్పటికీ, కాంగ్రెస్ అభ్యర్థిని శ్రీమతి కొండూరు పార్వతమ్మ గెలిచే అవకాశాలు కన్పడుతున్నాయి. పరిస్థితి అకస్మాత్తుగా కాంగ్రెస్‌కు అనుకూలంగా మారింది. మెజారిటీ అనేది పోలయ్యే వోట్లను బట్టి ఉంటుంది. (స్వ.వి)

ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 24: విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 103 డిగ్రీలు. (ఫారన్‌హిట్).

'రోహిణి' రాకెట్ ప్రయోగం

మద్రాసు, ఏప్రిల్ 24 : 'రోహిణి'—560 రకం రాకెట్‌ను నిన్న శ్రీ హరికోట రాకెట్ కేంద్రంనుంచి విజయవంతంగా ప్రయోగించారు. ఇది రెండు అంతస్తుల రాకెట్. ఇంతవరకు కేంద్రంలో దీన్ని నిర్మించారు.



మే 1 విడుదల!

అన్ని ముఖ్య కేంద్రములలోను 27-4-74 నుండి అడ్వాన్సు బుకింగ్ కలదు.

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ శు. తదియ: 1974 వ సం. ఏప్రిల్ 25 గురువారం గురు: శుద్ధ తదియ: వ. 10.53, లోహిణి: ఉ. 9.27, వర్జ్యం: వ. 1.52 మొదలు 3.23 వరకు, రా. 2.44 మొదలు 4.14 వరకు.

1974 వ సం. ఏప్రిల్ 26 శుక్రవారం శుక్ర: శు. చవితి: ఉ. 8.49, మృగశిర: రా. 8.05. వర్జ్యం: రా. 3.59 మొదలు 5.30 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ శు. తదియ: గురువారం

ఉప ఎన్నికల ఫలితాలు

—:o:—

మహారాష్ట్ర భారతదేశంలోని బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకటి. ఇక్కడి రాజకీయ చైతన్యం కూడా బాగా అభివృద్ధి చెందినదనవచ్చు. ఇక్కడ కొంత కాలంగా ఎన్నో రకాల ఆందోళనలు అప్పుడప్పుడు చెలరేగుతూనే ఉన్నాయి. అన్నిటికన్నా ముఖ్యమయిన ఆహారపదార్థాల కొరత ఇక్కడ బాగా కనిపిస్తూ ఉంది. ఇటువంటి పరిస్థితులలో మహారాష్ట్రలో అధికారంలో ఉన్న కాంగ్రెసు పార్టీ కొన్ని ఉప ఎన్నికలలో గెలువదేమోనని కొందరు అనుమానించారు. జున్నార్, కర్మలా (రిజర్వుడు) ఉప ఎన్నికలలో కాంగ్రెసు సునాయాసంగా గెలిచింది. రెండు ఎన్నికలలోనూ కాంగ్రెసు అభ్యర్థులకి పెద్ద మెజారిటీలు వచ్చాయి. ఈ విజయాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్‌కి విజయాలు అంటే కూడా సత్యదూరం కాకపోవచ్చు. కాంగ్రెసు అభ్యర్థులకి ఆయన దూరంగా ఉంటున్నారన్న ఆరోపణని ప్రజలలో అధిక సంఖ్యాకులు బలపరచటంలేదని వ్యాఖ్యానించినా తప్పు లేదనిపిస్తుంది. గుల్బార్గా లోక్‌సభ ఉప ఎన్నికలో కూడా కాంగ్రెసు పార్టీకి మంచి విజయం లభించింది. దీనంతటినీ బట్టి ప్రజలలో ఎందరిలోనో కాంగ్రెసు తప్ప వేరే పార్టీ అధికారంలో ఉండటానికి తగదన్న నమ్మకం కలిగిందని ఊహించటానికి అవకాశం ఉంది. అసలు నేటి ఎన్నికల విధానమే సక్రమంగా లేదన్న విమర్శకి సమాధానం చెప్పటం కష్టం. ఎన్నికలలో గెలిచి ప్రభుత్వాన్ని నిర్వహించటానికి అవకాశాన్ని సంపాదించుకొనగలిగిన వారు తమ అవకాశాన్ని దేశాభివృద్ధి కోసం వినియోగించాలని చిత్తశుద్ధితో నమ్మినట్లయితే ఎన్ని శాతం వోట్లు ఎవరికి పడ్డాయన్న ప్రశ్న అంత ముఖ్యమయినదిగా తోచదు. రాజకీయ ప్రచారం కోసమే కావచ్చు, అధికారంలో ఉన్నవారు అనుసరించిన కొన్ని విధానాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదన్న చైతన్యం ఎన్నో వర్గాలలో కలుగుతోందనటానికి ఆధారం ఉంది. దేశాన్ని పాలించే వారు తమ పొరపాట్లని సరిదిద్దుకుంటున్నారన్న నమ్మకం ప్రజలలో క్రమంగా బలపడుతూ ఉండవచ్చు కూడా. ఇటువంటి ఊహలన్నీ నిజమయితే ప్రస్తుత పరిస్థితులు కొంతవరకయినా బాగుపడి తీరుతాయి.

ఆంధ్రకు ఎరువుల కోటా పెంపుపై సత్వర నిర్ణయం: లోక్‌సభలో పలువురి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ఆంధ్రప్రదేశ్‌కు ఎరువుల కోటాపెంపుదలపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని, లేదో రాష్ట్రంలో ఆహారోత్పత్తి బాగా దెబ్బతినగలదని నిన్న లోక్‌సభలో ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖల పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులు కేంద్రానికి గట్టి విజ్ఞప్తి చేశారు.

వంటనీర్గం ప్రతిపదికపై వివిధ రాష్ట్రాలకు ఎరువులు సమంగా పంపిణీ చేసే విధానాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ అవలంబించడం లేదని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎం. సత్యనారాయణరావు విమర్శించారు. ఎరువుల కేటాయింపులో గత మూడేండ్లలో ఆంధ్రప్రదేశ్‌కు తీరనిఅన్యాయం జరిగిందని ఆయన అన్నారు. గత ఏడాది ఈ రాష్ట్రానికి కేటాయించిన ఎరువులలో 56 శాతం మాత్రమే వాస్తవంగా సప్లయిజరిగిందని ఆయన చెప్పారు. అయితే పక్కనుండు సారుగు రాష్ట్రాలనుంచి ఎరువులు పెద్దమొత్తంలో కొనుగోలు చేసుకున్నందున రాష్ట్రంలో ఎరువుల కొరత పరిస్థితినిపట్టుకోసడం జరిగిందని ఆయన అన్నారు. కాని రైల్వేల ద్వారా ఎరువుల అంతర్ రాష్ట్ర రవాణాపై కేంద్రం విధించిన నిషేధాలవల్ల ఇప్పుడు అది కూడా అసాధ్యమయిందన్నారు. కేంద్రం ఇప్పటికైనా రాష్ట్రానికి అవసరమైన ఎరువుల కోటాపూర్తిగా సప్లయి చేయగలిగితే, ఆంధ్రప్రదేశ్ మొత్తం దేశానికి కావలసిన ఆహార ధాన్యాలు సప్లయి చేయగలదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో పాడి పరిశ్రమను కేంద్రం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆయన విమర్శించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పి. ఎ. ప్రసాదరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌కు ఎరువుల కోటా చాలా తక్కువ ఉండడం వట్ల, ఆందోళన తెలుపుతూ ఈ కోటా పెంచనిచో, రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి దెబ్బతినగలదన్నారు. దేశం తీవ్రంగా ఆహార కొరతను ఎదుర్కొంటున్నప్పుడు ఆదుపు ఆహారోత్పత్తికోసం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌లో గల వనరులను పూర్తిగా వినియోగించుకొనడం అనివార్యమని ఆయన అన్నారు. ఆహారధాన్యాల దిగుమతికంటే ఎరువుల దిగుమతికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన సూచించారు. మెట్ట వ్యవసాయంపై పరిశోధనకు ప్రాధాన్యమివ్వాలని ఆయన అన్నారు. భూసంస్కరణల చట్టం శీఘ్రగతిని అమలు జరుగనిచో దేశంలో ఆహారోత్పత్తి తగ్గుతుందని, భూస్వాములు తమ మిగులు భూమి అభివృద్ధి పట్ల ఆసక్తి చూపబోరని ఆయన అన్నారు.

మరొక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం.రామగోపాలరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ఎరువుల కోటా పెంచాలని గట్టిగా విజ్ఞప్తి చేశారు. చక్కెర మిల్లులలో పరిస్థితి మెరుగుపరుచుకు ఆయన పెక్కు సూచనలు చేశారు.

5 వ ప్రణాళికాంతానికి ఆహార స్వయం సమృద్ధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: అయిదవ ప్రణాళికాంతానికి దేశం ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధి సాధించటమేకాక ఆహార భారీ నిల్వలను కూడా సమకూర్చుకొనగలదని వ్యవసాయ సహాయమంత్రి శ్రీ మధుర్య లోక్‌సభలో నిన్న విశ్వాసం వెలిబుచ్చారు.

బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చలో ఆయన జోక్యం చేసుకుంటూ అయిదవప్రణాళిక అంతానికి పాలఉత్పత్తి 2 కోట్ల 80 లక్షల టన్నులు పుంజగుదని అన్నారు.

చక్కెర మిల్లుల యజమానులు చెరకు ఉత్పత్తి దారులను దోపిడీ చేయకుండా వారికి రక్షణ కల్పించే చర్యలను గురించి పరిశీలిస్తున్నట్టు మంత్రి చెప్పారు. చెరకురైతు లకు చెల్లించవలసిన బకాయిల విషయంలో కూడా ప్రభుత్వం చర్యలు తీసుకొనవలసి వుందని ప్రస్తుతం 53 కోట్ల రూపాయల మేరకు ఈ బకాయిలుకలవని మంత్రిచెప్పారు.

1973—74 లో చక్కెర ఉత్పత్తి 43 లక్షల టన్నులని,అంతకుముందు సంవత్సరం 38 లక్షల టన్నులని ఆయన చెప్పారు. ఈ ఏడాది చక్కెర ఎగుమతులవల్ల అధిక ఆదాయం లభించగలదన్నారు.

కాంగ్రెస్, ప్రతిపక్షాల మధ్య కనీస సహకారావశ్యకత: శ్రీ దీక్షిత్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: దేశంలోని ప్రస్తుత ఆర్థిక, రాజకీయ సంక్షిష్ట పరిస్థితిలో, అధికారంలో ఉన్న కాంగ్రెసుపార్టీకి ప్రతిపక్ష పార్టీలకూ మధ్య కనీస స్థాయిలో సహకరించుకొనేందుకు ఒక కార్యక్రమం అనగా సహకరించుకొనటానికి కనీస కార్యక్రమము అవసరమని దేశీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ నిన్న రాజ్యసభలో సూచించారు.

చివరు పరిస్థితిపై నాలుగు గంటల పాటు జరిగిన చర్చకు శ్రీ దీక్షిత్ సమాధానమిస్తూ దేశంలో అరాజక పరిస్థితి ఏర్పడితే ఏ పార్టీకీ దానివల్ల ప్రయోజనం ఉండబోదని అన్నారు.

"దేశ క్లిష్ట పరిస్థితికి మీరు మమ్ము నిందించి, మేము మీపై ప్రతినింద చేసే, దానివలన మనలో ఏ ఒక పార్టీపైనా కూడా ప్రజలకి విశ్వాసం ఉండదు, ఉన్నది కాస్తా పోతుంది" అని శ్రీ దీక్షిత్ పేర్కొన్నారు.

దేశం అభ్యుదయ పంథాలో పురోగమించాలంటే, ప్రజాస్వామిక వ్యవస్థ సుష్ఠుగా సాగటం అవశ్యకం అని శ్రీ దీక్షిత్ చెప్పారు.

విద్యార్థులని గృహదహనాలకూ, దోపిడీలకూ ప్రేరేపించేరు జాతికి తీరని నష్టం చేస్తున్నవారవుతున్నారు అని ఆయన హెచ్చరించారు.

1922 లోనూ ఆ తర్వాత విద్యార్థులు స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారంటే, అది విదేశీ పాలకులకు వ్యతిరేకంగా జరిగినది కాని నేటి పరిస్థితి పూర్తిగా భిన్నమయినది అని శ్రీ దీక్షిత్ పేర్కొన్నారు.

"మధురకవి"

డాక్టర్ నాయర్ రోడ్డు నెంబరు పదిలో ఒక నిర్మాత ఆఫీసువుంది. ఆయనది వెల్కూరు మండలం. అక్షరశాల ప్రమేయం లేకుండా, పాండిత్యం అలవర్చుకున్న ప్రతిభావంతుడు. ఆయన నిమిషాలలో కవితను అల్లగల మేధావి.

ఇటీవల ఆయన గారిని వారి కచ్చేరీలో కలిశాను. ఆయన చెప్పిన కథను విన్నాను. కొన్ని ఘట్టాలు హృదయానికి హత్తుకుపోయాయి. కరుణ రస ప్రధానమైన కథ అది. దానికి "రామయతండ్రి" అని పేరు పెట్టడం జరిగింది.

నేను వ్రాస్తున్నది అతిశయోక్తికాదు అనుకుంటే ఒక మాట ఆకథను గూర్చి చెప్పాలి. మన కథానాయకులు ఎవరు అ కథను విన్నా, వెంటనే బద్దుకొంటారు ఆ వేషం వెయ్యడానికి. ఆ కథయొక్క మాటలను కూడా మధుర మధురంగా రచించిన ఆ వ్యక్తిని "మధురకవి" అనడంలో తప్పు లేదనుకుంటాను. అట్టి పుత్రుడు కథాంశం గొన్న చిత్రాన్ని ప్రస్తుతం మార్కెట్టులో సహాత్తరంగా ప్రదర్శించ జరుగుతున్న "సాంఘికదేవుడు" చిత్రం దర్శకుడు చేశాడు.

నాయర్ రోడ్డు నివాసి 'మల్లెమాల' ఎం. ఎస్. రెడ్డి అని, ఆయన కథను డైరెక్ట్ చేస్తున్నది బి. వి. ప్రసాద్ అని పాఠకులు తెలుసుకోవాలిగా.

దినఫలం

25-4 1974 గురువారం

శక సం. 1896 వైశాఖమాసం 5

★ మేషం: ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. నూతన విషయాలను తెలుసుకుంటారు.

★ వృషభం: వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి.

★ మిథునం: మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. అధిక వ్యయం జరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

★ కర్కాటకం: మునుముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. రావలసిన డబ్బు అందుతుంది.

★ సింహం: వృత్తిలో ముఖ్యమయిన వ్యక్తులను కలుసుకుంటారు. బంధువులకు సహాయం చేస్తారు.

★ కన్య: వ్యాపారంలో ఆదాయం భాగుంటుంది. పనోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. విలాస వస్తువులు కొంటారు.

★ తుల: కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. అనవసరమైన వ్యయం చేస్తారు.

★ వృశ్చికం: వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుపగలరు. నూతన వ్యవహారాలు బాగుంటాయి.

★ ధనుస్సు: ఏ వ్యవహారంలోను మొగమాటాలకు లొంగిపోవడం తగదు. పుణ్యకార్యాలు చేస్తారు.

★ మకరం: మీ కార్యక్రమాలు బాగుంటాయి. మీ ప్రయత్నాల వల్ల భవిష్యత్తులో ఉపయోగం ఉంటుంది.

★ కుంభం: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. సాటివారిలో గౌరవం అభిస్తుంది.

★ మీనం: మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. సజ్జన సాంగత్యం అభిస్తుంది మిత్రులకు సహాయం చేస్తారు.

—మహేష్.

మంత్రివర్గ విస్తరణకు శ్రీగఫూర్ కేంద్రంఅనుమతికోరే సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్, తమ పార్టీ సహచరులతో మాట్లాడిన తర్వాత, మంత్రివర్గం విస్తరణకు కేంద్ర నాయకత్వపు అనుమతి కోసం కోరవచ్చునని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్‌శర్మ నిన్న రాత్రి యిక్కడ పేర్కొన్నారు.

శ్రీ గఫూర్‌తో సుమారు 2 గంటల పాటు సంభాషణలు జరిపిన దరిమిలా డాక్టర్ శర్మ విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ గఫూర్ నిన్న మధ్యాహ్నం ఇక్కడికి పలువురు పిలుపు అందుకొని వచ్చారు.

శ్రీ జగ్జీవన్‌రామ్ కుమారుడు శ్రీ సురేష్ కుమార్ మంత్రివర్గంలో చేర్చుకొనబడటంలో శ్రీ జగ్జీవన్‌రామ్‌కు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ప్రమేయం వున్నట్లు ఎవరయినా అనటం నిరాధారమని శ్రీ గఫూర్ తమకు చెప్పినట్లు డాక్టర్ శర్మ కొన్ని ప్రశ్నలకి జవాబిస్తూ చెప్పారు.

తాము శ్రీ జగ్జీవన్‌రామ్ మార్గ దర్శకత్వంలో నడుచుకోవలసివున్నట్లుగా శ్రీ గఫూర్ భావిస్తున్నారనీ, బీహార్‌లో ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనుటకు, శ్రీ గఫూర్‌కు గట్టి మద్దతు యివ్వాలని శ్రీ జగ్జీవన్‌రామ్ భావిస్తున్నారనీ డాక్టర్ శర్మ పేర్కొన్నారు.

—:o:—

మద్రాసు, ఏప్రిల్ 24: కొన్ని దేశాల సందర్శనకు ఇచ్చే పాస్‌పోర్టులపై వీజా విధిస్తారనే వదంతులను భారత ప్రభుత్వం ఖండించింది.

శ్రీమతి గాంధి—నెవిన్ చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: భారత్‌లో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం బర్మా అధ్యక్షుడునెవిన్ ఇక్కడకు వచ్చిన కొన్ని గంటలలో భారత్—బర్మా చర్చలు ప్రారంభమైనవి.

పాకిస్తాన్ నుంచి ఇక్కడకు రాగానే నెవిన్ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కలుసుకున్నారు. తరువాత నెవిన్ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో 45 నిమిషాలు చర్చలు జరిపారు. ఈ ప్రాంతంలో పరిణామాలపైన, ద్వైపాక్షిక సంబంధాలపైన వీరు ఒకరి అభిప్రాయాలు మరొకరు తెలుసుకున్నట్లు తెలుస్తున్నది.

ఉభయ నాయకుల మధ్య లాంఛనప్రాయమైన చర్చలు నేడు ప్రారంభమవుతాయి.

నెవిన్ భారత్‌లో నాలుగు రోజుల పర్యటన నిమిత్తము నేటి మధ్యాహ్నం యిక్కడకు వచ్చారు.

ఆయనకు విమానాశ్రయం వద్ద రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రభృతులు స్వాగతం చెప్పారు.

బర్మా విమాన సంస్థకు చెందిన ప్రత్యేక విమానంలో నెవిన్ ఇక్కడకు రాగానే 21 తుపాకులతో గౌరవవందనం సమర్పించడం జరిగింది.

పడవ ప్రమాదంలో 100 మంది మృతి

రంగూన్, ఏప్రిల్ 24: ఇక్కడికి ఆగ్నేయంగా సుమారు 248 కిలో మీటర్లలో చేపలు పట్టే పడవ ఒకటి సుమారు 150 మంది ప్రయాణికులతో మొన్న ఆదివారం నాడు మునిగిపోవటం జరిగి ఆ ప్రమాదంలో సుమారు 100 మంది మృతి చెందినట్లు నిన్న ఇక్కడ అధికారయుతంగా తెలియజేయబడింది.

అధికారయుతమైన వార్తాసంస్థ "వాన్ గార్డ్" సహాయ బృందాలు సజీవులైన 50 మందిని మాత్రమే వెలికి తీసుకుని రాగలిగినట్లు తెలియజేసింది.

—:o:—

బెంగుళూరు, ఏప్రిల్ 24: భారత యాత్రికుల సంస్థ 1971 లో రు. 175 లక్షల పెట్టుబడితో 100 గదులతో నిర్మించిన అశోకా హోటలు 1973—74 లో రు. 15 లక్షల విదేశమారక ద్రవ్యాన్ని ఆర్జించింది.

బియ్యం, ధాన్యం రవాణాపై ఆంక్షలు రద్దు: తమిళనాడు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, ఏప్రిల్ 24: రాష్ట్రంలో బియ్యంధరలు అదుపు చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం వెంటనే బియ్యం, ధాన్యం అంతర్ జిల్లా రవాణాపై ఆంక్షలు, ప్రొక్యూర్‌మెంటులెవీ నిబంధనలు సడలించింది.

ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నిన్న శాసన మండలిలో ఈ విషయమై ఒక ప్రకటన చేస్తూ, తంజావూర్ కన్యాకుమారి జిల్లాలు, కేరళ సరిహద్దులోని, మరికొన్ని ప్రాంతాలుతప్ప మిగతా రాష్ట్రంలో బియ్యం ధాన్యం రవాణాపై ఆంక్షలు తొలగించబడగలవని చెప్పారు.

వర్తకులచే ధాన్యం, లెవీకొనుగోళ్ళపై ప్రొక్యూర్‌మెంటులెవీ తంజావూరు జిల్లా మినహా మిగతా అన్ని జిల్లాలలోను 25 నుంచి 15 శాతానికి తగ్గించినట్టు ఆయన చెప్పారు.

సరిహద్దు ప్రాంతాలలో దొంగరవాణా నిరోధశక్తులను విస్తృతం చేయడానికి స్థానిక పోలీసులు, హోంగార్డులు, స్వచ్ఛందసేవా సంస్థల సేవలు వినియోగించుకొనున్నట్టు, కూడా ఆయన తెలిపారు.

మాఊరిసమస్య

ఊనగట్ల కొరత

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

మా వూరి హైస్కూలులో 10 వ తరగతిదాకా ఉంది. కాని స్కూలు బిల్డింగు లేదు.

కె. నాగభూషణరావు వూనగట్ల పోస్టు కొవ్వూరు తాలూకా (వయా విడదవోలు) ప. గో. జి.

బొమ్మరాజపురం-సమస్య

మా వూరి బందెలదొడ్డి శిథిలంగా ఉంది. దానికి ప్రభుత్వంవారు బందెలు మాత్రం వసూలు చేస్తారు.

సొమం. దల భాస్కర్ సామందల వెంకటస్వామి కుమారుడు శ్రీ బొమ్మరాజపురం (సబ్ ఆఫీసు) పుత్తూరు తాలూకా చిత్తూరు జిల్లా.

ఆస్తి హక్కు: న్యాయమూర్తి చిన్నపరెడ్డి వివరణ

ఒంగోలు, ఏప్రిల్ 24: ఒంగోలు న్యాయవాద సంఘం వార్షికోత్సవం ఈనెల 21 న జరిగింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎ. వి. కృష్ణారావు స్వర్గీయ నాయని నరసింహారావునాయుడు చిత్రపటాన్ని పెషన్స్ న్యాయమూర్తి శ్రీ ఆర్. నటేశన్ స్వర్గీయ దాసరి వెంకటేశ్వర్లు చిత్రపటాన్ని, ఆవిష్కరించారు.

హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ ఎ. వి. కృష్ణారావుకు శ్రీ ఒ. చిన్నపరెడ్డిని న్యాయవాద సంఘం అధ్యక్షుడు శ్రీ పి. నరసింహస్వామి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎస్. దశరథరామిరెడ్డి స్వాగత పత్రాలు సమర్పించారు.

న్యాయమూర్తి శ్రీ ఒ. చిన్నపరెడ్డి ప్రసంగిస్తూ,మనం అందరం కలిసి దీక్షాయుతంగా కృషి చేసినట్లయితేనే దేశం ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కాగలవన్నారు.

ఆస్తి హక్కును రద్దు చేయకుండా బీదరికాన్ని నిర్మూలించడం వీలవుతుందా అని ఆయన ప్రశ్నిస్తూ ఆస్తి హక్కుకు ఉద్యానన చెప్పి, పనిచేయడానికి హక్కు, జీవన భృతి హక్కు, నివాసం హక్కు మొదలయిన వాటినిరాజ్యాంగంలోపొందుపరచవలసినసమయం ఆసన్నమయినదా లేదా అన్న విషయం గురించి న్యాయవాదులుఆలోచించాలని ఆయన చెప్పారు.

భూసంస్కరణలు మొదలయిన వాటిని గురించి ప్రస్తావిస్తూ, పెద్ద ఎత్తున భూసంస్కరణలను అమలు జరపడం, భూమిని పునఃపంపిణీ చేయడం లేదా ఉమ్మడి సొత్తు చేయడం అనే వాటివల్ల మాత్రమే గ్రామీణ సామాజిక వ్యవస్థను మార్పు చేయడం సాధ్యమా అన్న విషయాన్ని గురించి పరిశీలించాలని ఆయన అన్నారు.

శ్రీయుతులు జి. కామేశ్వరశర్మ, ఎం. సుబ్రహ్మణ్యం, వై. శ్రీధరరావు, జి. సత్యనారాయణ ప్రభృతులు కూడా మాట్లాడారు. శ్రీ ఎ. రామస్వామి వందన సమర్పణచేశారు. (స్వ.వి.)

—:o:—

గ్రామస్తులకు పరపతి సౌకర్యం

కర్నూలు, ఏప్రిల్ 24: మహబూబ్ నగర్ టవును హాలులో జరిగిన సమావేశంలో వనపర్తి, బొజ్జనపల్లి గ్రామస్తులకు ఒక్కొక్కరికి రు 500 చొప్పున ఋణాలను ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు అందచేశారు. యూనియన్ బ్యాంకు వారు 54 మందికి ఈ సౌకర్యం సమకూర్చారు.

నిరుద్యోగిగానున్న యువకునికి ఎరువుల దుకాణం ప్రారంభించడానికి రు 25 వేలు చెక్కులిచ్చారు. ఒక ఫోటోగ్రాఫరు కొత్త వ్యాపారం ప్రారంభించడానికి పరపతి సౌకర్యం సమకూర్చారు. రిక్షాతొక్కు వానికి రిక్షా కొనుగోలుకు రు 800 యిచ్చారు. స్వ.వి.

—:o:—

విశాఖపట్నంలో పాల ధర పెంపు

విశాఖపట్నం, ఏప్రిల్ 24: ఇక్కడ పాల ప్రాజెక్టు వారి పాల బీటరుకు నాలుగు పైసలు పెరిగింది. పెరగక ముందు లీటరు. 1.50 లు.

పాల సేకరణ ధర పెరిగినందున అమ్మకం ధర పెరిగిందని సమగ్ర పాల సరఫరా పథకం మేనేజరు డా. లక్ష్మీపతిరాజు చెప్పారు. అమ్మకం ధర పెంపుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో చెయిర్ కార్ ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 24: విజయవాడ, సికింద్రాబాద్‌లమధ్య నడిచే గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌కు ఇప్పుడున్న మొదటి తరగతి కోచికి బదులు అత్యాధునిక మయిన సౌకర్యాలకల మొదటి తరగతి చెయిర్‌కార్‌ను జోడించారు. ఈ ఏర్పాటు నేటినుంచి అమలులోకి వస్తాంది. చెయిరకార్‌లో 60 కుషన్‌సీట్లు (విమానాలలోని సీట్లు మాదిరివి) వుంటాయి.

వెండి ధర

ఏప్రిల్ 24:

కలకత్తా మార్కెట్	
వెండి కిలో రు	1255—00
హైదరాబాదు మార్కెట్	
వెండి 1 కిలో రు.	1250—00
" 10 గ్రాములు రు	12—75

ఒకే కాన్పులో 4 గురు శిశువుల జననం

గోరక్‌పూర్, ఏప్రిల్ 24: చేరిచేరా ఆసుపత్రిలో ఒక హరిజన మహిళకు గత శుక్రవారం ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగశిశువు జన్మించారు. ఆ మహిళకు ఇది మొదటికాన్పు. తల్లి,పిల్లలు క్షేమంగా వున్నారు. పిల్లలు ఒక్కొక్కరు 4 పౌన్లు బరువు వున్నారు.

బలహీనవర్గాల కర్తవ్యం

ఆర్యా! నేటి పరిస్థితులలో ప్రధాని శ్రీమతిఇందిరాగాంధిని బలపరచాలి. శ్రీ జలగన్ని బలపరిస్తే శ్రీమతిగాంధిని బలపరచినట్లే. బలహీనవర్గాలవారు దీనిని గమనించాలి.

ఎస్. సైదుల్లాబేగ్, ఎమ్.ఎల్.ఏ., పీలేరు, చిత్తూరుజిల్లా.

ఇంటర్ ఫలితాలు

ఆర్యా! డిసెంబరులో జరిగిన ఇంటరు పరీక్షలలో రాసిన చాలామంది విద్యార్థుల ఫలితాలు పేపరులో రాకపోవటం బాధాకరంగా ఉంది. తీరా చూస్తే వారి మార్కులు కూడా కాలేజీలకి రాలేదు. కాకినాడ సెంటరులో రాసిన విద్యార్థులంతికి ఈవిధంగా జరిగింది. వారు పాసయినట్లా, తప్పినట్లా? వారు ఇప్పుడేమి చెయ్యాలి?

ఎస్.నిరంజనరావయ్య, ఎమ్.ఎస్.సి., డి.జి.ఎల్., కుయ్యేర, కాదనాకితాలూకా.

దౌర్జన్యం ఆక్రమణ

ఆర్యా! సంస్థలు దవుర్జన్యం వలన, ఏధులలో పరిష్కారం కావు అనిపిస్తే శ్రీమతి ఇందిరాగాంధిగారిపార్టీ పాతకాంగ్రెసు కార్యాలయాన్ని ఎందుకు ఆక్రమించుకున్నట్టు?

గాదిరామమూర్తి, కంట్రాక్టర్ ఎండ్ మర్చెంట్, మంచిర్యాల, ఆం.ప్ర.

కల్తీ సమస్య

ఆర్యా! చట్టాల ద్వారా ఆహారపదార్థాలలో కల్తీని నిరోధించగలమా?

ఈ సమస్య పరిష్కారం కావాలంటే అన్ని రకాల వ్యాపారులనీ, ఇన్‌స్పెక్టర్లనీ సమావేశపరిచి, ఈ రెండువర్గాల మధ్య చర్చలు జరిపించి, ఒకవేళ కల్తిదారులెవరో తెలుసుకుని తగిన చర్యలు తీసుకోవాలి.

కోటూరు అప్పలరాజు, విశాఖజిల్లా రైస్ మిల్లర్స్ ఎసోసియేషన్ కార్యదర్శి, ఎలమంచిలి.

ఎరువుల విషయంలో అక్రమం

ఆర్యా, ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వబడిన ఎరువుల కోటా చూచినపుడు, మన రాష్ట్రాన్ని కేంద్రం ఎంత తక్కువ దృష్టిలో చూస్తున్నదో అర్థం కాగలదు. మనకంటె ప్రక్కనున్న తమిళనాడుకు అయన పెక్కు సూచనలు చేశారు.

తాళాలు

గణయామాస జానకీ
గర్హితం చ తథా తాసాం
సీతాం ప్రాప్య నిరర్థకమ్ 82
వాళ్ల తర్జనభర్జనలను ఆ తల్లి గడ్డిపోచలాగా చూసింది. అమె దగ్గర వాళ్ల అరుపులు ఏమీ పని చెయ్యలేదు.

వృథా గర్జిత నిశ్చేష్టా
రాక్షస్యః పీతితానః:
రావణాయ శశంసుస్తాః
సీతా వ్యవసితం మహత్ 83
మద్యం తాగుతూ మాంసం తింటూ బ్రతుకు వెళ్లించే ఆ రాక్షసుల గర్జనలు పని చెయ్యకపోవడం వల్ల వాళ్ళు ఇంకేమీ చెయ్యలేక రావణుడి దగ్గరకు కొందరు వెళ్ళి చెప్పారు. అది వారదానికేనా అంగీకరిస్తానుగానివాణ్ణికన్నెత్తి చూడనైనాచూడను. అన్నదని,

(సశేషం)

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

58 వ సర్గ

యాతే తస్మిన్ దశగ్రీవే
రాక్షస్యో విక్రుతాననా:
సీతాం నిర్భర్త్సయామాసు
ర్వాక్యై: క్రూరైస్సుదారుణై: 81

అలా రావణుడు వెళ్లగా యిక్కడ కాపున్న రాక్షసిమూక కన్నంతా గుడ్డింతా చేసుకుని అనరాని వినరాని దుర్భాషలతో సీతాదేవిని నానావిధాలా ఆడిపోయ నారంభించారు.

(ఆ రావణుడు వాళ్లకి చెప్పి వెళ్లాడు నయానా భయానా చెప్పి తన దారికి తీసుకురండని. ఆ మాట ప్రకారం వాళ్ళు ఆమెను బెదరగొట్టారు.)

తృణ వద్భాషితం తాసాం
ఎక్కువ ఎరువులు గాడకారనడం హాస్యాస్పదమే కాగలదు. అన్ని రాష్ట్రాలకంటె మిన్నగా మన రాష్ట్రంలో ఈ సంవత్సరం అరు లక్షల టన్నుల బియ్యం, అనగా 9 లక్షల టన్నుల ఎద్దు ప్రభుత్వం సేకరించింది. ధాన్యసేకరణ లెక్కలోకి తీసుకుంటే, ఏ రాష్ట్రానికి ఎక్కువ ఎరువులు కావలెనో లక్ష్యం కాగలదు.

కొంతకాలం క్రితం, ప్రస్తుత ముఖ్యమంత్రి రైతులు, ఒక బస్తా ధాన్య మిస్తే, ఒక బస్తా ఎరువు యివ్వగలమన్నారు. మన రాష్ట్రానికి బరిపి నీజనుకు 2.58 లక్షల టన్నుల ఎరువులు అవసరం కాగా, కేవలం 1.23 లక్షల టన్నులు, కేంద్రం యివ్వజూపటం, రాష్ట్రంలో పూర్తి అవసరాలకు ఎరువులు యివ్వకపోవటం, కేంద్ర ప్రభుత్వం మనలను ఇప్పు చూపు చూస్తున్నదనటానికి నిదర్శనమే కాగలదు.

చాలిన్న

విజయవాడ మునిసిపాలిటి

నోటిఫికేషన్

G2-11641/61

విజయవాడ మునిసిపాలిటి యాక్టు 7 ఆఫ్ 1930 ఆంధ్రప్రదేశ్, ఆంధ్ర ఏరియా; టౌను ప్లానింగు యాక్టు సెక్షను 12 ననుసరించి నోటిఫికేషన్

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ టవున్‌ప్లానింగ్ ఆక్టులోని రూలు 49 క్రింద ఆంధ్రప్రదేశ్ గెజెట్ 17.1.74 తేదీన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారిచే లూ దిగువ నోటిఫికేషను బి. ఒ ఎం. ఎస్. నెం. 522, ఎం. ఎ. ది. 13.12.73 ప్రకటించబడినది.

లూ దిగువ నుద్దేశించి హద్దులకు సంబంధించిన స్థలములకు 31.3.1975 లోగా ముత్యాలంపాడు డ్రాఫ్టు టవున్ ప్లానింగ్ స్కీమును తయారుచేసి ప్రకటించి ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) టవున్ ప్లానింగ్ ఆక్టులోని సెక్షన్ 12 క్రింద సంక్రమింపబడిన అధికారములనుననుసరించి గవర్నమెంటు వారిశాంక్షను నిమిత్తము గవర్నమెంటు వారికి పంపవలసినదిగా విజయవాడ మునిసిపల్ కవున్సిలు వారిని ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు యిందుమూలముగా ఆదేశించడమైనది.

ముత్యాలంపాడు డిటైల్డు టవున్ ప్లానింగ్ స్కీము ఏరియా హద్దులు.

ఉత్తరము: పాయిభావురం గ్రామ సరిహద్దు.

తూర్పు:— 54వ నెంబరు మానవరం.

దక్షిణము:— బుడమేరు.

పడమట:—విజయవాడ గ్రామపు 65,-53, 29, 28, 18, మరియు 17 డి. నెం. గల స్థలము.

పై స్కీములో చేరిన ఏరియాలు చూపు ప్లాను మ్యాపు నెం. 1 చూసుకొనుటకు ఆఫీసు పనిచేయు అన్నివేళలయందు ఆఫీసులో వుంచబడినది.

2. 1920 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర యేరియా) టవున్ ప్లానింగ్ యాక్టు 17వ సెక్షను క్రింద మునిసిపల్ కవున్సిలు నుంచి గాని బాధ్యత గల స్కీములో చేర్చబడిన యేరియాలలోని భూములకు సంబంధించి ఎట్టి బిల్డింగులు, కట్టుటగాని, కట్టుకొనుటకు పూనుకొనుటగాని పునర్నిర్మాణము చేయుట గాని లేదా నిర్మాణము పనిగాని లేదా కంట్రాక్టు చేయుటగాని చేయకూడదు.

3. 1920 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర యేరియా) టవున్‌ప్లానింగ్ ఆక్టు 23వ సెక్షను క్రింద టవున్‌ప్లానింగ్ స్కీముల కారణము గాక, ఆస్తి విలువ పెరిగినను గాని, లేక పెరుగుటకు అవకాశమున్న గాని అట్టి ఆస్తి యాజమాని నుండి సెక్షన్ 14 క్రింద స్కీములను గవర్నమెంటు వారి శాంక్షను చేస్తూ నోటిఫికేషన్ ప్రకటించబడిన తరువాత స్కీములో నిర్ణయించిన సంవత్సరముల లోపలకు ఆయా పాలిటీ రేటు ప్రకారము సాధిస్తా బెటరుమెంటు కంట్రిబ్యూషను వసూలు చేయుటకు మునిసిపల్ కవున్సిలుకు హక్కు గలదు. సెక్షన్ 25 నబ్ సెక్షను (1) క్రింద సదరు ఆస్తి విూద గవర్నమెంటుకు యివ్వవలసిన ఏడైన భూమి రెవెన్యూ శిస్తులు ముందుగా చెల్లించవలసిన అవసరమునకు లోబడి అట్టి బెటరుమెంటు కంట్రిబ్యూషను సంవత్సరమునకు నిర్ణయింపబడిన మొత్తములో సగము వంతున అర్ధ సంవత్సర వాయిదాలుగా చెల్లించుచుండవలయును.

4. ఆంధ్రప్రదేశ్ టవున్ ప్లానింగ్ రూలు 66ల క్రింద :—

i) సెక్షన్ 10 లేక 12 క్రింద నోటిఫికేషను పంపబడిన తరువాత అట్టి నోటిఫికేషనుకు సంబంధించిన ఏరియాలో ఎవరి ఏ ఆవరణ పైటిలు అయిన ట్రాన్సఫరు అయిన పక్షములో ఎవరి పైటిలు ట్రాన్సఫర్ అయినదో సదరు ట్రాన్సఫరు దస్తావేజు ఎగ్జిక్యూషను అయిన తరువాత మూడు నెలలోగాని అది రిజిస్టరు అయివున్న యెడల రిజిస్టరు అయిన తరువాతగాని దస్తావేజు ఎగ్జిక్యూటు కాకుండా ట్రాన్సఫర్ జరిగి ఉండిన గాని అట్టి ట్రాన్సఫర్ గురించి నోటీసు మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ అధికారికి నోటీసు యివ్వవలయును.

ii) సెక్షను 10 లేక 12 క్రింద సదరు నోటిఫికేషను ప్రకటించబడిన తరువాత ఏ ఆవరణ యజమాని అయిన చనిపోయిన యెడల సదరు పైటిలు వారసుడు గాని యితరత్రా గాని ఎవరికి ట్రాన్సఫర్ చేయబడుతుందో సదరు వ్యక్తికి అట్టి ట్రాన్సఫర్ గురించి లిఖితపూర్వకమైన నోటీసు మొదటి యజమాని చనిపోయిన ఒక సంవత్సరములో గాని మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ అధికారికి యివ్వవలయును.

3. రూలు క్రింద యివ్వవలసిన నోటీసును మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ అథారిటీ ఆదేశించిన ఫారములలో యుండవలయును. ట్రాన్సఫర్ అయినవ్యక్తికిగాని పైటిల్స్ సంక్రమించిన వ్యక్తికిగాని ఆయా సందర్భానుసారము కోరబడిన యెడల సర్టిఫికేటు ట్రాన్సఫర్ అయినట్లు రుజువుపరచే ఏ పత్రములైనా మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ అథారిటీ ముందు దాఖలు చేయవలెను.

4. మునిసిపల్ ఎగ్జిక్యూటివ్ అథారిటీకి అట్టి నోటీసు యివ్వకుండా పైన తెలిపిన ప్రకారము ట్రాన్సఫరు చేసిన ప్రతి వ్యక్తి అట్టి ఉపేక్ష వల్ల కలిగే ఏ ఇతర బాధ్యతలో పాటు అతడు నోటీసు యివ్వే వరకు గాని లేదా మునిసిపలు రిజిస్టరులో ట్రాన్సఫర్ రికార్డు చేయు వరకు గాని ట్రాన్సఫర్ అయిన ఆవరణ మీద విధింపబడు బెటరుమెంటు కంట్రిబ్యూషను చెల్లింపవలసిన బాధ్యత కూడా వహింపవలసి యుండును. అయితే రూలులో ఏది కూడా దిగువ విషయములకు భంగము కలిగించరు.

ఎ. సదరు కంట్రిబ్యూషను చెల్లింపుకు ట్రాన్సఫర్ మీద ఉన్న బాధ్యత.

బి. 25 సెక్షను క్రింద (1) సబ్ సెక్షను (1) క్రింద కవున్సిలుకు గల ప్రభుత్వ హైయము.

మునిసిపల్ ఆఫీసు, విజయవాడ, 25.1.74 } కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు, విజయవాడ మునిసిపాలిటి

పుస్తకములు

మీ హృదయము ఏణను మీటి తనువు మనసు పులకింపజేయు కారంసెట్టివారి ఉన్నత సవరించిన (1) ప్రేమకావ్యం. (2) మహా విజయము. 1కి రూ.1.50. పాసుకాటుకు, తెలుకాటుకు సమస్త మొండిరోగములకు డబ్బుఖర్చులేనివనా ప్రాచీనమహార్షు అపమృతవైద్యములు తెలుపునమ్మకమైన నకమ్మనికవితలగల గ్రంథము 'గృహసంజీవి' వెలరూ.1.50. పై 3కిఆర్డరుగానినిం.ఒ.గాని పంపినవారికి పోస్టేజి ఉచితం. ప్రతులకు:— K.L.N.Publications, Lalbahadurnagar. Tirupati లేక కారంసెట్టి లక్ష్మీనారాయణ. ముదుంపాడుపోస్ట్, కడపజిల్లా.

పటమట గ్రామపంచాయతి

టెండరు నోటీసు

విజయవాడ తాలూకా పటమట గ్రామ పంచాయితీకి ఈ దిగువ నుదహరించినవస్తువులు సరఫరా చేయుటకు సీల్డు టెండరులు ది. 6.5.1974 సాయంత్రము 4 గంటల వరకు పటమట గ్రామ పంచాయితీ కార్యనిర్వాహక అధికారిచే తీసుకొనబడి అదే రోజు 4.15 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. డిపాజిట్టు చెల్లించని టెండరులు అంగీకరించబడవు. సప్లయి చేయవలసిన వస్తు వివరములు తదితర షరతులు పంచాయితీ ఆఫీసునుండి పొందవచ్చును.

అయిటము నెం.	పేర్లు	డిపాజిట్టు
1.	మంచినీటి సప్లయికి చెందిన స్పేషల్సు	రు. 200
2.	స్పేషనరీ సామానులు	రు. 100
3.	ప్రజారోగ్య పరికరములు	రు. 50
4.	లైటింగు సామానులు, బల్బులు	రు. 200
5.	బండిలాగుటకు —ఎద్దు సప్లయి చేయుట II కంట్రాక్టు కాలము 1—4—74 నుంచి 31—3—75 వరకు	

(సం.) జి. అమ్మేశ్వరరావు, కార్యనిర్వహణాధికారి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు మరియు మునిసిపల్ ఇంజనీరింగు డిపార్టుమెంటు

టెండరు నోటీసునకు సంబంధించి

No. 2059/T2/CIP/74-12/13.4.74

ఈ క్రింద వివరించిన అయిటములకు టెండర్లు అందుకొనుటకుగాను యీ ఆఫీసు టెండరు నోటీసు నెం: 2059/T2/CIP/74—1 తేది 28—2—44 ప్రకారము నిర్ణయింపబడిన తేదీ 15—4—74 నుండి 16—5—74నకు పొడిగింపబడినది. టెండర్లు అందుకొనబడుటకున్ను, టెండర్లు తెరుచుటకున్ను లోగడ నిర్ణయింపబడిన వేళలు మార్పు లేక అలాగే వుండగలవు.

క్ర. నెం.	ఒరిజనల్ నోటీసునందు గల అయిటము	సామగ్రి వివరము.
1.	6	పోత యినుము స్పెషల్ పి. ఎ. ఆర్. పి. పి.ఏ. పి. పైపులకు తగినవి.
2.	7	రిజిడ్ పి. వి. సి. పైపులు మరియు ఆక్సెసరీస్.
3.	8	డుక్కు సీసము.
4.	9	స్టాన్‌వేర్ పైపులు మరియు ఫిట్టింగులు.
5.	10	ఆర్. పి. పి. పైపులు.

సం కృష్ణారావు నరమ్. ఫర్ చీఫ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్తు.

గన్నవరం మంచినీటి సమస్య పరిష్కారం: ముఖ్యమంత్రి హామీ

గన్నవరం, ఏప్రిల్ 24: నేటి ఉదయం ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు ఇక్కడకు విహారంలోవచ్చారు. మంత్రులు శ్రీయుతులు చనుమోలు వెంకట్రావు, ఎం.వి. కృష్ణారావు, దేవాదాయరావు, పలువురు శాసన సభ్యులు, అధికారులు అనధికారులు స్వాగతమిచ్చారు. ఇక్కడ మంచినీటి కొరత నివారించండిని, వెంటనే గ్రాంటు మంజూరుచేయవలసిందిగా కోరుతూ సర్పంచి శ్రీ జాస్తి వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి పత్రం సమర్పించారు. ఈ విషయమై జిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి మాట్లాడారు. బావుల లోతు పెంచాలని ముఖ్యమంత్రి చెప్పారు. మంచినీటి సరఫరాకు శాశ్వత ఏర్పాటు గురించి పరిశీలిస్తానని ముఖ్యమంత్రి చెప్పారు. గ్రామకమిటీవారు కూడా పంచలాది సంతకాలతో విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. (స్వవి.)

మే 7న బెంగాల్ బంద్

కలకత్తా, ఏప్రిల్ 24: నిత్య జీవితావసర వస్తువులను సక్రమంగా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా మే 7వ తేదీన 'బెంగాల్ బంద్' జరపాలని మార్క్సిస్టు పార్టీ నాయకత్వాన తొమ్మిది వామపక్ష పార్టీలు నిర్ణయించారు.

ఈ పార్టీల నాయకులు నిన్న యిక్కడ సమావేశమైనారు.

మే 3వ తేదీన దేశ వ్యాపితంగా నిరసన దినం జరుపబడుతుందని ఆరోజున బెంగాల్‌లో శాసనోల్లంఘన జరుగుతుందని పేర్కొన్నారు.

మే 7న జరిగే బెంగాల్ బంద్‌లో తాము పాలొ గొనబోవని సి. పి. ఐ. తెలిపింది.

కావలెను

ఆఫీసు పనికి పట్టభద్రులు కావలెను. వీరు 30 యేండ్ల లోపువి అవివాహితులుగా వుండవలెను. మీ పాస్‌పోర్టు సైజు ఫోటో, అటెస్టు చేయబడిన సెర్టిఫికేట్లు యొక్క కాపీలు, మరియు స్టాంపులు కవరుతోడరళాను చేయగోరదమైనది. Ramsons India, Valnur P.O. (Via) Kushal Nagar. Coorg

SUMMONS FOR DISPOSAL OF SUIT

(05 Fri 5)

In the Court of Additional District Judge at Sirohi (Rajasthan)

Suit for Possession and Partition of Property.

SUIT NO 18/73

Smt Sodi Devi W/O Shri Kantilal Doshi Palal Lane, Sirohi, -Plaintiff

Sanghvi Hazarimal & Others Sara (Rajasthan -Defendants.

Whereas defendent No 2, Sanghvi Juharmal S/o Hinduji of Siana, Rajasthan and Tadpatri Andhra Pradesh intentionally evading service of summons, It is hereby notified that if you shall not defend the case on 15th May 1974 at 11 A.M.in person or by Pleader, the day fixed for the final disposal, it will be heard and determined Ex-parte.

Given under my hand and seal of the court this 10th day of April 1974.

Addl. District&Sessions Judge Sirohi (Rajasthan)

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 2/74 తేది 16 4-74

ఈ క్రింది వానికి తేది 15—5—1974 సాయంత్రం 3 గంటల వరకు సీలు వేసిన పబ్లిక్ టెండర్లను డివిజినల్ ఇంజనీర్, డబ్లింగ్ III కాజీపేట వారు కోరుతున్నారు.

పని పేరు	సుమారు విలువ	చెల్లించవలసిన డిపాజిటు సెక్యురిటి డిపాజిటు	ఎర్నెస్ట్ పనీ	మొత్తము
ఆమోదించినరకమునకుచెందిన40ఎం.ఎం. (1½") సైజు మరియు 25 ఎం.ఎం. (1") సైజు గల గట్టిదైన, మన్నికైన రాతి కంకర సరఫరాచేసి రామగుండం, ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సైడింగ్ పొడవునా లాట్లు కట్టుట.	రూ. 399400	రూ. 2000	రూ. 8000	రూ. 10,000

ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసు నుండి పొందిన నిర్ణీత ఫారములలోనే టెండర్లు దాఖలు చేయవలెనుఇందు నిమిత్తము రు. 10 లను దక్షిణమధ్య రైల్వేకు చెందిన ఏ స్టేషన్ మాస్టరుకైనను లేక చీఫ్ / డివిజినల్ క్యాషియర్, సికింద్రాబాద్ వారికి చెల్లించి దరిమిలా పొందిన రశీదును దాఖలుపర్చి 14—5—74 సాయంత్రం 5 గంటల వరకు స్వయంగా ఫారములు పొందవచ్చును. రు. 12 వంతున చెల్లించి 11—5—1974 వరకు పోస్ట్ ద్వారా కూడా పొందవచ్చును.

టెండర్లు 15—5—1974 సా. 3—30 గంటలకు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో తెరువబడును.

డివిజినల్ ఇంజినీర్ III

Pub. 30/74—75 డబ్లింగ్/కాజీపేట.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada.
Phones: 75667 & 75226.

విత్తనాల సంస్థ పరిస్థితి: లోక్‌సభలో తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: జాతీయ విత్తనాల కార్పొరేషన్‌ను పూర్తిగా ప్రైవేటీకరించే పని చేసే ప్రతిపాదికపై పుంజుకునేందుకు త్వరగా కొన్ని చర్యలు తీసుకోనగలమని నేడు రాజ్యసభలో ప్రభుత్వం వాగ్దానం చేసింది. కార్పొరేషన్ వ్యవహారాలు గందరగోళంగా తయారైనాయని కొందరు సభ్యులు పేర్కొన్నారు.

కార్మిక సంఘాల ముఖ్య స్వార్థం పట్ల ఈ సంస్థలో క్రమ శిక్షణ లేదు. ఏర్పడింపని వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ షిండే అన్నారు. రవుపిలుబం కారణంగా అధికారులు తమ బాధ్యతలను స్వీకరించినప్పుని సంబర్భాలు వున్నవని ఆయన చెప్పారు. ఇటీవలివరకు కార్పొరేషన్ అధ్యక్షుడుగా వున్న శ్రీ దేవ్‌రాజ్ పాటిల్ రాజ్యసభకు ఎన్నికయినందున ఈ పదవికి తగిన వ్యక్తిని కనుగొనటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు.

జాతీయ విత్తనాల కార్పొరేషన్ కలకత్తా నాళ్ళ గౌహతిలోని పిండి మిల్లుకు మూడు వందల క్వింటాల్స్ గోధుమ విత్తనాలు పిక్కయించడం గురించి శ్రీ నిరేన్ ఘోష్ (శ్రీయుతి సుశీలాఅధికారి, శ్రీమతి సుమిత్రా కులకర్ణి, సర్దార్ ఆజ్మద్‌అలి ప్రశ్నించారు. ఈ పిక్కయానికి బాధ్యులయిన అధికారులపై ఏమి చర్య తీసుకున్నారని వారు అడిగారు.

అస్సాంలో పంపిణీకి 150 క్వింటాల్స్ కేటాయించబడ్డాయని, యిది కేటాయించబడిన పత్రికలకు సంబంధించిన సమాచారం సేకరించబడుతున్నదని శ్రీ షిండే తెలిపారు. అస్సాంలోని పత్రికలకు కేటాయించిన గోధుమ విత్తనాలలో ఏ మాత్రమైనా పిండిగా చేయబడినవేమో నిర్ణయించడానికి శాఖాంతర్గత దర్యాప్తులు జరుపుతున్నట్లు చెప్పబడినది అలాగే [illegible] పూర్తి కాగానే అందిన [illegible] ముందుంచబడుతుందని [illegible] చెప్పారు.

గోడపత్రికలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ప్రభుత్వరంగం వార్తాపత్రికకు నెలకొల్పవలసిన అవసరం కలదు. లేదని నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా పేర్కొనబడింది.

వెనుకబడిన ప్రాంతాలలో ప్రధాన భాషలలో గోడ పత్రికలను నిర్వహించబడునని ప్రభుత్వం భావిస్తున్నది.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23: రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ఉస్మాన్, ఆదుదాబాద్ ప్రదేశాలలో నాలుగు రోజులు పర్యటించి నిన్నను రాజధానికి తిరిగి వచ్చారు.

రాజమండ్రిలో అగ్నిప్రమాదం

రాజమండ్రి, ఏప్రిల్ 24: ఇక్కడి సుబ్బారావుపేటలో మొన్నరాత్రి అగ్నిప్రమాదం సంభవించి సుమారు పదం తాటాకు ఇళ్ళు కాలిపోయాయి. ఇందువల్ల రెండువందల పైగా కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. కొన్ని వేల రూపాయల లొక్కం కాలిపోయింది. నష్టం గమ్యం లేదు. 1 అక్టోబరు ఉదయం ఎలాంటి ప్రాణ నష్టం జరిగినట్లు తెలియలేదు. కాని ఐదేళ్ల డొకడుకళ్లు తన ఇంటి ముందు మంటలను చూసి దిగ్భ్రాంతుడయి చనిపోయినట్లు తెలిసింది. సబ్‌కలెక్టర్ శ్రీ కె. రామచంద్ర, తహసీల్దార్ శ్రీ వెంకన్న ఈ ప్రాంతానికి వెళ్ళి, అగ్నిబాధితులను పరామర్శించారు. మంటలను చేపర్ మిల్లు వాటర్ టాంకర్ల సహాయంతో ఆర్పివేశారు. అగ్నిమాపక దళంవారు రావడం ఆలస్యమైంది. (స్వ. వి.)

ముతక ధాన్యాల ధరలు: లోటు రాష్ట్రాలలో తగ్గుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24: ముతక ధాన్యాల రవాణాపై ఆంక్షలను తొలగించిన దరిమిలా, పెక్కులోటు రాష్ట్రాలలో ధరలు తగ్గాయి. మిగులు రాష్ట్రాలలో వాటి ధరలు పెరిగాయి. మిగులు రాష్ట్రాలనుంచి లోటు ప్రాంతాలకు ముతక ధాన్యాలు రవాణా కావడం వల్ల ఇది సంభవించింది. ధరల పెరుగుదలకు కాలపరిస్థితి కూడా కొంతకారణమని వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో శ్రీ జగ్‌జిత్‌సింగ్‌కు తెలియజేశారు.

భారత్‌తో మైత్రి సంధి రద్దు: భషాని సూచన

ఢాకా, ఏప్రిల్ 24: భారత్ రష్యాలతో బంగ్లాదేశ్ కుదుర్చుకున్న మైత్రి ఒప్పందాలను రద్దుచేసుకోవాలని జాతీయ అవామీ పార్టీ నాయకుడు మౌలానా భషాని నిన్న ఇక్కడజరిగిన పెద్ద బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు.

ఆరు ప్రతిపక్ష పార్టీల ఐక్య సంఘటన ఈ బహిరంగసభను ఏర్పాటు చేసింది. ఐక్య సంఘటనకు భషాని అధ్యక్షుడు. పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడైన శ్రీ అతావుర రహమాన్ ఖాన్ కూడా ఈ సభలో ప్రసంగించారు.

శ్రీ జిలెల్లమూడి అమ్మ

హైదరాబాద్, ఏప్రిల్ 24: శ్రీజిల్లెల్లమూడిఅమ్మ సన్నిధిని పంజాగుట్టలో ఈనేల పాతిక ఉపనయనాలు జరిగాయి. ఈనేల ఉదయం అనేక వందల మందికి అమ్మ దర్శనం యిచ్చారు. అందులో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కుటుంబం కడాడవున్నది. సాయంత్రం ఎర్రమంజిల్ కాలనీకి ఎదురుగావున్నటువంటి హాలులో కవిపండిత గోష్ఠి జరిగింది. శ్రీ అమ్మ రేపు షంషాబాద్ షాద్‌నగర్, జడ్చర్ల మీదుగా రాత్రికి తిరిగి వస్తారు.

కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు భాయం: హయగ్రీవాచారి ప్రకటన

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, ఏప్రిల్ 24: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి అక్రెడిట్టేటు, ఆలంపురం నియోజకవర్గాలలో పర్యటించి వచ్చాక, పత్రికలకు ఒక ప్రకటన చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు భాయమన్నారు. ఈ రెండు శాసన సభా నియోగజకవర్గాలలోనేగాక, మిగతా 6 నియోజకవర్గాలలో కూడా వోటర్లు అభ్యుదయకర విధానాలను అవలంబిస్తున్నందువల్ల కాంగ్రెస్‌పక్ష అభ్యర్థులకే వోట్లు యివ్వాలని కోరారు.

విద్యామంత్రి

హైదరాబాదు, ఏప్రిల్ 24: విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు 26వ జగ్గయ్యపేట కాలేజీ ఉత్సవంలోను, 27 సాయంకాలం విజయవాడ త్యాగరాయ ఉత్సవాలలోను పాల్గొని, 29 కి హైదరాబాదు చేరతారు. 30 న విమానంలో తిరుపతి వెళ్లి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో పాల్గొని మే 1 ఉదయానికి విజయవాడ వచ్చి ఆంధ్ర ఎత్రిక వజ్రోత్సవ సభలో పాల్గొని, ఆ మధ్యాహ్నానికి గన్నవరం నుంచి విమానంలో హైదరాబాదు చేరతారు.

శ్రీ రాజగోపాలరాజు

హైదరాబాద్, ఏప్రిల్ 24: తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణమండపాల ఉద్యోగిగా నియమింపబడిన శ్రీ పి. ఎస్. రాజగోపాలరాజు ఏప్రిల్ 26న ఇక్కడి నుంచి విమానంలో బయల్దేరి తిరుపతి వెడతారు. అదే రోజున ఆయన ఆ ఉద్యోగంలో ప్రవేశిస్తారు.

చక్కగా వ్రాయుటకు సరియైన సాధనము

సిల్పి, బ్లాక్ లైట్-హార్డ్, జిప్సీ స్పెషల్-బోల్డ్, మయూర & పెర్మనెంట్ బ్లాక్ లెడ్ పెన్సిల్స్,
మరియు
స్పెక్ట్రమ్ కలర్ పెన్సిల్స్, పెన్సిల్ లీడ్ & బాల్ పాయింట్ పెన్సిల్స్

ది మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరీ
3, స్ప్రింగర్స్ వీధి, మద్రాసు—1.

తమిళనాడు, కర్నాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరి రాష్ట్రములకు డిస్ట్రిబ్యూటర్స్:- హిందూస్థాన్ స్టేషనరీస్ ఏజెన్సీస్,
29, నారాయణ మొదలి వీధి, మద్రాసు—1.



టాటా డీసిల్ వాహనములకు
ఉచిత పరీక్షా సదుపాయం
దేశ శ్రేయస్సు కోసం ఫ్యూయల్
అత్యధికంగా ఆదా చేయడంలో సహాయపడండి

మీకు దగ్గరలోగల మా సర్వీస్ సెంటర్ వద్ద ముందుగానే ఓ తేదీ నిర్ణయించుకొని ఆ తేదీనాడు నిర్ణయింపబడిన సమయానికి మీ వాహనంతోపాటు విజయం చేయండి. మాచే మీ వాహనం పరిపూర్ణంగా పరిశీలింపబడుతుంది.
ముఖ్యంగా ఈ దిగువ భాగాలు ప్రత్యేక శ్రద్ధతో పరీక్షింపబడతాయి.

● ఇంజన్
● ఫ్యూయల్ ఇంజెక్షన్ పంప్
● నాజిల్స్
● క్లచ్
● బ్రేకులు
● స్టీరింగ్
● ఇతర క్లిష్టమైన అమరికలు

మీ మంచి కోసమే ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోండి.

టాటా డీసిల్ వాహనములకు
ఉచిత పరీక్షా సదుపాయం

TATA DIESEL VEHICLES SERVICE CENTRE • SALES • SERVICE • SPARES

శ్రీ రామదాసు మోటార్ ట్రాన్స్‌పోర్టు ప్రయివేట్ లిమిటెడ్,
బ్రాంచి: బందరు రోడ్డు, విశాఖపట్నం. ★ పి. బి. నెం. 42, సుబాష్ రోడ్డు, కాకినాడ-1.

గమనిక: మా కాకినాడ హెడ్ ఆఫీసునందు 15—4—74 నుండి 11—5—74 వరకు మరియు మా బ్రాంచి బ్రాంచినందు 29—4—1974 నుండి 11—5—74 వరకు పై సదుపాయమును పొందగలందులకు కోరుచున్నాము.

CHAITRA-T-124 TEL

నేడే మూటింగు ప్రారంభం

లోకేశ్వరి ఫిలిమ్సు వారి

లాయర్ లక్ష్మీపతి

నిర్మాతలు : డి. కె. రావు, కె. కె.మూర్తి * కథ స్క్రీన్‌ప్లే డైరెక్షన్ ఎస్. వి.స్వామి

నిర్మాణ నిర్వహణ : యెర్రంశెట్టి జనవరాలు

క్రొత్త కలలు, క్రొత్త గానాలు, నిటువలోరితెరిన నటీనటులు, సమర్థుల సంగీతిక నివ్వుగులు—అంతా అవుట్‌డోర్‌షూటింగులతోనే తీర్చిదిద్దుతున్న గొప్పసాంఘిక చిత్రం. త్వరలోనే చూస్తారు. చూచి ఆనందిస్తారు.

బల్లగాలివూసులేవో తెలుపుచున్నది
మధురమైనమైకమేదో కలుగుచున్నది

శ్రీధర్ కళామందిర్ వారి

కోడెనాగులు అర్ధరాత్రి హత్యలు

దర్శకుడు దాసరి M.V.గోపాలరావు

దర్శకత్వం T.R.రఘునాథ్

మాటలు వసంతకుమార్

పాటలు శ్రీశ్రీ

సంగీతం కుమార్

అందాల పుణ్యా పిక్చర్స్ రిలీజ్

నేడే ఉదయం ఆటతో విడుదల

విజయవాడ	...	శ్రీ మారుతీ
గుంటూరు	...	శ్రీ లక్ష్మి పిక్చర్ ప్యాలెస్
ఒంగోలు	...	శ్రీ వెంకటేశ్వర టాకీస్
భీమవరం	...	శ్రీ స్వామీజీ టాకీస్
గుడివాడ	...	శ్రీ గౌరీశంకర్ టాకీస్

బంగ్లాదేశ్‌కు త్వరలో సమితి సభ్యత్వం : స్వరన్ సింగ్ ఆశాభావం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 24 : నవ్యరాజ్య సమితి సభ్య ప్రతినిధి బుధ సెప్టెంబరులో సమావేశమైనప్పుడు బంగ్లాదేశ్‌ను చేర్చుటకు గలరని తాము ఆశిస్తున్నామని విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్‌సింగ్ చెప్పారు.

ఆయన సమితి ప్రత్యేక సమావేశంలో పాల్గొని నేడు ఢిల్లీకి తిరిగి వచ్చారు. భారత ఉపఖండంలోని మూడు దేశాలమధ్య మానవతా సమస్యపై కుదిరిన ఒప్పందం వల్ల పెక్కు దేశాలు హర్షం తెలిపినవని, దానివల్ల సమితిలో బంగ్లాదేశ్ చేరడానికి గల కరోధాలు దాదాపు తొలగిపోయినవని భావిస్తున్నారు.

ఢిల్లీ త్రైపాక్షిక సమావేశం ఫలితాల వల్ల సమితి ప్రత్యేక సమావేశం సమీప భవిష్యత్తులో సంతృప్తి ప్రకటించినదని స్వరన్ సింగ్ తెలిపారు.

శ్రీ సింగ్ న్యూయార్క్‌లో వున్న పది రోజులలోను వివిధ దేశాల ప్రతినిధులతో సంభాషణలు జరిపారు. అమెరికా, రష్యా, ఈజిప్టు విదేశాంగ మంత్రులను, ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియాల మంత్రులను శ్రీ సింగ్ కలుసుకున్నారు. భారత్‌కు అమెరికా సహాయం పునరుద్ధరణ గురించి కిసింగర్‌తో తాను చర్చించలేదని శ్రీ సింగ్ తెలిపారు.

ఈ మనోరంజన్ సృష్టించిన మహామాంత్రికుడు వీరో తెలుసా ? షిర్మాకపూర్ !
తప్పక చూడండి !
ఈస్ట్‌మన్‌కలర్ రోజూ 3 ఆటలు
మనోరంజన్ (A)
(వినోదం) సంగీతం RD-బర్మన్
పూర్ణచంద్రరావు

లోకేశ్వరి ఫిలిమ్సువారి 'లాయర్ లక్ష్మీపతి' చిత్రములో నటించుచున్న అడబాల సముద్రరావు

విజయవాడ పౌరులకు వినూత్న అవకాశం !

నేడే సాయంత్రం 6 గంటలకు గొప్ప ప్రారంభం !

శ్రీ ఎస్ బార్ అండ్ రెస్టారెంటు

(వినోదా పిక్చర్ ప్యాలెస్ పక్కన)

విజయవాడ–2. ఫోన్ : 75368

* రుచికరమైన చైనీస్, అంతర్జాతీయ పదార్థాలు, ఫలహారాలు, మధుర రుచ్య పానీయాల బార్.
* అన్ని పదార్థాలు అనుభవంగల చైనీస్, భారతీయ పాకశాస్త్ర నిపుణులచే తయారీ.
* ఇటువంటి బార్‌ల నిర్వహణలో 30 సంవత్సరముల అనుభవంగల మిస్టర్ వాంగ్ అజమాయిషీలో ఈ బార్ నిర్వహణ.
* సాయం సమయాలలో పార్టీలకు హోటల్ లాన్

* అన్ని ఆధునిక సదుపాయాలతో అందాలుచిందే చక్కని భవనం
కార్లు నిలుపుకొనడానికి సువిశాలమైన స్థలం
* మీరు కోరిన భోజన పదార్థాలు, ఫలహారాలు, రుచ్యమైన మద్యము, తాజాగా అప్పటికప్పుడు అందించుట, మా భాతాదారుల పట్ల సౌజన్య పూర్వకమైన సర్వీసు ఈ బార్ ప్రత్యేకత.

సాయంకాలం ఉల్లాసంగా గడపటానికి అనువైనచోటు

నేడే దయచేయండి !

త్వరలో ఎయిర్‌కండిషన్ చేయబడుతూంది.

జ్యోతిషము

జాతకము లేక 108 లో ఒక అంకె వ్రాసి పంపండి. 3 ప్రశ్నలు రు. 2 మాత్రము. పి.సి. ఖర్చులు నీరు. విరహాలానుభవము కలదు.
మాస్టర్ డి. వి. కెష్టేశ్వర రావు.
ఎస్ట్రా—పెదిమ్ము, తుద్యారావుపేట, తాడేపల్లిగూడెం. ప. గో. జిల్లా.

Books & Periodicals

Account Test (Andhra Pradesh) previous years Questions with Answers and Guides for : Part I, II. Executive Officers & P.W.D. officers, Tests available. Prospectus free. Account Test Institute, 12/1-B Police Commissioner's office Road. Egmore, Madras-600008.

స్మృతి

ఎం. ఎల్. సావిత్రి

జననం : 15—5—1933

మరణం : 8—5—1970

నాకు, పిల్లలకు నీ ఒనర్చిన నిస్వార్థ సేవలను నీవాటికీ మరువలేము. నీ అనురాగపూరితమైన అందమైన ముఖము నా మదిలో ఎల్లప్పుడూ మెదులుతూనేవుంటుంది. రోజులగడిచే కొద్దీ నీచేరువకువస్తున్న నీ ప్రేమైకమూర్తి.

నీ ప్రియతమ భర్త, ఎం. శంకరరావు

బాధ్యతకే కేటు

సౌభాగ్యానికి టిటి — సుదర్శన్

సుదర్శన్ చిట్స్ (ఇండియా) లిమిటెడ్

సుదర్శన్ టి. కె. టవర్స్, కీల్కట్టలై, చెన్నై-600117

రిజిస్టర్డ్ ఆఫీసు: బాలాజీ-678011

బ్రాంచి ఆఫీసు: వైట్స్ రోడ్డు, మద్రాసు-600014

నేడే విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

ముగ్గురు అమ్మాయిలు

విజయవాడ	...	అప్సర సినిమాహాలు (ఏ.సి.)
గుంటూరు	...	లిబర్టీ థియేటర్
విశాఖపట్నం	...	అలంకార్ థియేటర్
రాజమండ్రి	...	కుమారి పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	...	విజై టాకీస్
నెల్లూరు	...	కనక మహల్
తెనాలి	—	అలంకార్ టాకీస్
విజయనగరం	...	కృష్ణ సినిమా
ఏలూరు	...	రమా మహల్
భీమవరం	...	పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్
మచిలీపట్నం	...	నటరాజ్ పిక్చర్ ప్యాలెస్
గుడివాడ	...	నీలా మహల్
తణుకు	...	నరేంద్ర చిత్రమందిర్
ఒంగోలు	...	శ్రీరామ్ పిక్చర్‌ప్యాలెస్
ఆమలాపురం	...	లీలా మహల్
తాడేపల్లిగూడెం	...	నటరాజ్ టాకీస్
నరసాపల్లి	...	రాజా పిక్చర్‌ప్యాలెస్
చీరాల	...	శ్రీ గోపాలకృష్ణ టాకీస్
పిఠాపురం	...	సూర్య మహల్
హైదరాబాదు	...	శాంతి (ఏ. సి.)
హైదరాబాదు	...	అప్సర థియేటర్
సికింద్రాబాదు	...	రాజేశ్వర్
వరంగల్లు	...	లక్ష్మీ టాకీస్
కరీంనగర్	...	వి. వి. మహల్
కర్నూలు	...	అలంకార్ థియేటర్
అనంతపూర్	...	సీప్ థియేటర్
బళ్లారి	...	ముబారక్ టాకీస్
కడప	...	రమేష్ టాకీస్
చిత్తూరు	...	సంతోష్ టాకీస్ థియేటర్

శ్రీతిరుమలాంబ ఫిల్మ్స్ వారి సమర్పణ నవభారత ఆర్ట్ ఫిలింస్ వారి నిర్మాత: పి.ఎస్.ప్రకాశరావు సంగీతం: టి.చలపతిరావు స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె.ప్రత్యగాత్మ

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్